సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 25 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

### శ్రీరాములకుంట

## పార్కు స్థలాన్ని కాపాడండి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీరాములకుంట పార్క్ ను గతంలో నిజాంపేట గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వెల్స్ ఫార్గో అందించిన సిఎస్ఆర్ నిధుల కింద అభివృఎద్ధి చేసి అతి సుందరీకరణగా తీర్చిదిద్దడం జరిగింది, కానీ తర్వాత కాలంలో మునిసిపాలిటీగా ఏర్పడిన తర్వాత దాన్ని మున్సిపాలిటీ నిర్వహించాల్సింది పోయి బిఆర్ఎస్ నాయకుల చేతిలోకి వెళ్లడం వారు గతంలో రెండుసార్లు పార్క్ ప్రవేశానికి టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేయడం కూడా జరిగిందన్నారు. కానీ వివిధ నాయకులు కాలనీ ప్రజలు అడ్డు చెప్పడంతో దాన్ని విరమించుకోవడం జరిగిందని, ప్రతిసారి పార్కు సంబంధించిన స్థలంలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసి డబ్బులను దండుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయాలపై గతంలోనే తెలియజేయడం జరిగిందని, అదేవిధంగా పార్క్ ఎంట్రెన్స్ ముందు ఉన్న మిగతా 2లో

# గార్బేజ్ ఫ్రీ సిటీగా చేయడమే ప్రధాన లక్ష్యం

### జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ను విజయవంతంగా తొలగించడం లో విశేష కృాఎషి చేసిన పారిశుధ్య కార్మికులు,సంబంధిత అధికారులకు శనివారం జిహెచ్ఎంసిలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పారిశుధ్య కార్మికుల కృాఎషితోనే హైదరాబాదు నగరానికి జాతీయ స్థాయి లో అవార్డులు అందుకున్నా మని అందుకు వాందరిని ఆమె అభినందించారు. మిగతా 2లో




### టీచర్లు విద్యార్థుల భవిష్యత్ కోసం

## నిరంతరం కృషి

### మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి



చార్మినార్, మేజర్ న్యూస్: టీచర్లు విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం కృాఎషి చేస్తారని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం ఛత్రినాక అయోధ్యనగర్లో విజ్ఞాన్ మోడల్ హై స్కూల్లో కరస్పాండెంట్ జి.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభకు ఆమె ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మిగతా 2లో

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్ : ఎఎస్ రావు నగర్ డివిజన్ లో శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేకర్ రెడ్డితో కలిసి ఆయన సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమ్యూనిట్టి హల్ దగ్గర సీసీ రోడ్ పనులు, రూ. 51 లక్షల వ్యయంతో , శ్రీనివాస్ నగర్ గ్రౌండ్ వద్ద సీసీ రోడ్ పనులు, రూ. 40లక్షల వ్యయంతో. అంజనా క్లాసిక్ ఒక వాలీ స్కూల్ దగ్గర సీసీ రోడ్ పనులు, రూ. 64 లక్షల వ్యయంతో. ఈ పనులను ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,డివిజన్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి ,,నాయకులు,కాలనీ వాసులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు .

సూర్య



# గార్బేజ్ ఫ్రీ సిటీగా చేయడమే ప్రధాన లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :** నగరంలోని 30 సర్కిళ్ళ లో 492 జీవీపీలను ఎలిమినేట్ చేసారని తెలిపారు. జిహెచ్ఎంసి లో రెస్ట్ లేకుండా పని చేయాలని, అందుకు ఆర్పీల సహకారం తీసుకుంటున్నామన్నారు. అవార్డులు ఇచ్చి కార్మికులను ప్రోత్సహిస్తున్నట్లే, ఆర్పీలను కూడా ఇన్సెంటివ్స్ఇచ్చి ప్రోత్సహించాలని కమిషనర్ ను కోరారు. అవార్డ్ సాధించిన వారు మిగతా వారికి స్ఫూర్తి కలిగించాలన్నారు. కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ.. పారిశుధ్యం బాగుంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృాఎష్టి సారించామన్నారు.నగరం లో మొత్తం 3400 జి వి పి లను గుర్తించామని, జి వి పి ల వద్ద అపరిశుభ్రత పెరిగిపో వడంతో జివిపి ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టామని తెలిపారు. దీంతో చెత్త ఎవరు వేస్తున్నారన్నది గమనించి వారికి అవగాహన కల్పించడంతోపాటు చెత్తను స్వచ్ఛ ఆటోలకు ఇవ్వని వారి ఇంటికి వెళ్ళి మెప్మా మహిళలు వారికి అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఎస్ ఎఫ్ ఏ లను ఢిల్లీ వరకు తీసుకెళ్ళి అవార్డ్ లను తీసుకున్నామని గుర్తు చేశారు.మెయిన్ రోడ్ మీద చెత్త కనపడకుండా పారిశుధ్య నిర్వహణ కొనసాగుతుందన్నారు. డిప్యూటి కమిషనర్ లు ఉదయం ఆరు గంటలకు క్షేత్ర స్థాయి లో ఉంటూ, పూర్తిస్థాయి దృాఎష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి బస్తీలో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం, అన్ని విభాగాల సమన్వయ సహకారం కృాఎషితోనే వంద శాతం జివిపి ఎలిమినేషన్ సాధ్యమవు తుందన్నారు.అనంతరం గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ను విజయవంతంగా తొలగించడం లో విశేష కృాఎషి చేసిన (298) మంది పారిశుధ్య కార్మికులు,సిబ్బందిని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్ శాలువా , ప్రశంసా పత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యు సి డీ హెల్త్ అడిషనల్ కమిషనర్ లు ఉపేందర్ రెడ్డి, చంద్ర కాంత్ రెడ్డి, రవి కిరణ్, జోనల్ కమిషనర్లు అభిలాష అభినవ్, వెంకన్న డిప్యూటీ కమిషనర్లు, సఫాయి కార్మికులు, ఎస్ ఎఫ్ ఏ లు, తదితరులు పాల్గొన్నారు.

## టి.టి.డి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతిరుమల, తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా అగ్రికల్చర్ కాలనీ శ్రీ రామాలయం గణేష్ మండపంలో మేడ్చల్ జిల్లా గీతానగర్ శ్రీ కృష్ణ దేవాలయంలలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాద్, టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు టి. సురేందర్, టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పూజా ద్రవ్యాన్ని ఉత్సవ కమిటికి అందజేయడం జరగింది. కలశ పూజ, వస్త్రధారణ, తిలక ధారణ, కంకణ ధారణ, పుష్పాభిషేకం, జల క్షీర పంచామృత స్నానం, ధూప, దీప నైవేద్య నారికెళ్ల నివేదన మంగళహారతి, ఘంటానాదం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కల్పము స్వామి వారి విశిష్టత గురించి ప్రవచనాలు, మంగళ నీరాజనం, ఆశీర్వచనం అనంతరం తీర్ద ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ టి. బుచ్చిరెడ్డి, జనరల్ సెక్రటరీ గోవర్ధన్, కాలనీ ప్రసిడెంట్ జి. చంద్రమోహన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. సుబ్బారావు, ట్రెజరర్ ఎ. జితేందర్‌రెడ్డి, శ్రీ కృష్ణ దేవాలయం గీతా దేవాలయం మేడ్చల్ మాల్కాజ్‌గిరి జిల్లా దేవాలయకమిటి సభ్యులు కాళిదాసు, ఉపేందర్‌రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు వేద పండితులు అర్చక పురోహితులు వివి కృష్ణమా చార్యులు, ఎస్ అరుణ్‌కుమార్‌లు తీర్ద ప్రసాదాలు ఆశీర్వచనం చేశారు. విజయప్రతాప్ మహారాజ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

## నకిలీ కోకోనట్ ఆయిల్‌ను విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్-ఈస్ట్ జోన్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పారాచూట్ బ్రాండ్ కొబ్బరి నూనె,నకిలీ డిటర్జెంట్ పౌడర్,సర్ఫ్ ఏక్సెల్,వీల్ తదితర వస్తువులను నకిలీగా తయారిచేసి,ఎంతో పకడ్బందిగా అక్రమ వ్యాపార లావాదేవీలు చేపడుతున్న ముగ్గురు నిందితులను టాస్క్‌ఫోర్స్ సెం టల జోన్ టీమ్‌తోపాటు కాచిగూడ పోలీసుల సహకారంతో నిందితులను అరెస్టు చేయడం జరిగిందని డి.సి.పి. ఆర్. గిరిధర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి డి.సి.పి. ఆర్. గిరిధర్ తెలిపిన వివరాల ప్రకారం....కీసరలోని నాగారంకు చెందిన మహేంద్ర సింగ్ (29),బీహర్ రాష్ట్రం సమస్తిపూర్‌కు చెందిన మిథిలేష్‌కుమార్((23), త్రియంకుమార్ (19)లుకల్సి నకిలీ ఉత్పత్తులను అసలైన కంపెనీల ఉత్పత్తులుగా ప్యాకింగ్‌చేసి,కిరాణా,సూపర్ మార్కెట్లకు సరఫరా చేస్తూ తప్పించుకుని తిరుగుతున్న నిందితులను కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సెంట్రల్ జోన్ పోలీసులు,కాచిగూడ పోలీసులతోకల్సి నిందితుల కదలికపై పూర్తి నిఘాను ఉంచి,ఏట్టకేలకు ఈ ముగ్గురు నిందితులను శనివారం అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు రెండు కోట్ల మేరకు నకిలీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. ఆర్. గిరిధర్ తెలిపారు. ఈ దాడి కేసును టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్.రాశ్మీ పెరుమల్ ఆదేశాలమేరకు,ఈస్ట్ జోన్ డి.సి.పి. ఆర్.గిరిధర్ పర్యవే క్షణలో,టాస్క్‌ఫోర్స్,కాచిగూడ ఇన్‌స్పెక్టర్ బి. రాజు నాయక్,ఎన్.రామలక్ష్మణ్‌రాజు, ఎస్.సాయి కిరణ్, ఎస్.ఐ. పి. రవికుమార్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# ట్రాఫిక్ కంట్రోల్ రైమ్ జంక్షన్ వద్ద సిగ్నల్ జంప్‌లకు పాల్పడిన వాహనాదారులకు ఛాలన్లు వేసిన నాంపల్లి ట్రాఫిక్ ఎస్.ఐ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ జంక్షన్‌వద్ద సిగ్నల్ జంపింగ్‌కు పాల్పడుతున్న ద్విచక్రవాహనారులను శనివారం ఉదయం నాంపల్లి ట్రాఫిక్ పోలీసులు గురించి, వాహనాదారులమీద ఛాలన్లు వేశారు. నాంపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆనంది పర్యవేక్షణలో ట్రాఫిక్ ఎస్.ఐ.అహ్మద్ బాషా ఆధ్వర్యంలో పలువురు వాహనాదారులమీద ఛాలన్లు వేశారు. అనంతరం ఎస్.ఐ. అహ్మద్ బాషా మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్‌లవద్ద సిగ్నల్ జంప్‌లకు పాల్పడుతున్న వాహనాదారులమీద కొరఢా ఝుళిపిస్తున్నట్లు,ఏవరైతే సిగ్నల్‌ను జంప్ చేస్తారో, వారిమీద వేయ్యి రూపాయలకుపైగా జరిమానా విధించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ద్విచక్రవాహనా దారులు ట్రాఫిక్ సిగ్నల్‌లవద్ద ఏమాత్రం సిగ్నల్ జంపింగ్‌కు పాల్పడకుంటే ఛాలన్ల బాధనుంచి తప్పించు కోవచ్చని, రోడ్డు ప్రమాదాలనుకూడ నివారించి నట్లు అవుతారని ఆయన చెప్పారు. వాహనాదారులందరు తప్పని సరిగ్గా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఆయన కోరారు.




# శ్రీరాములకుంట పార్కు స్థలాన్ని కాపాడండి



**మొదటి పేజి తరువాయి :**

పార్కింగ్ స్థలంలో బిఆర్ఎస్ నాయకుల అండదండలతో రోజుకు ఒక దుకాణాలు ఏర్పాటు చేస్తూ పార్కు స్థలాన్ని పూర్తిగా కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని పార్కింగ్ స్థలంలో దుకాణాలు వేస్తే పార్కుకు వచ్చే వారు వాహనాలను ఎక్కడ పార్కు చేయాలో తెలియక రోడ్డుపైన పార్కు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పార్క్ మెంటెనెన్స్ అంతంత మాత్రంగా కొనసాగుతూ ఉంది పబ్లిక్ ప్రదేశాలలో బిఆర్ఎస్ నాయకులు డబ్బాలు పెట్టి కమర్షియల్ గా వాడుకుంటుంటే కూడా ఇక్కడున్న అధికారులు ఎందుకు వాటిని తొలగించడం లేదని మున్సిపల్ కమిషనర్ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పార్క్ ఎంట్రన్స్ లో ఉన్న దుకాణాలను వెంటనే తొలగించాలని లేదంటే వాటర్ ట్యాంక్ నుండి పార్క్ ఎంట్రెన్స్ వరకు బడుగు బలహీన వర్గాల ఉపాధి కొరకు దుకాణాలు మేము కూడా ఏర్పాటు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## టీచర్లు విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం కృషి

**మొదటి పేజి తరువాయి :**సబితా ఇంద్రారెడ్డికి శాలువతో సన్మానించారు. విద్యార్థులు సాంస్కృాఎతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. గత పదేండ్ల కాలంలో తెలంగాణ సర్కార్ హాయంలో విద్యార్థుల చదువుల కోసం ఎంతో కృాఎషి చేశామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చదువులను అందించేందుకు కృాఎషి జరిగిందన్నారు. తల్లిదండ్రులకు ఎంత బాధ్యత ఉంటుందో.. టీచర్లకు కూడా విద్యార్థులపై అంతే బాధ్యత ఉంటుందన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణగా చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రతి టీచర్ కోరుకుంటుందన్నారు. ఓపక్క గ్రామంలో ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలను అందిస్తునే మరోపక్క పాతబస్తీలో విద్యార్థుల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి చదువులను తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రతి టీచర్ కోరుకుంటుందన్నారు. ఓపక్క గ్రామంలో ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలను అందిస్తునే మరోపక్క పాతబస్తీలో విద్యార్థుల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి చదువులను అందిస్తున్నందుకు కరస్పాండెంట్ వుల్లారెడ్డిని అభినందిస్తున్నానన్నారు. అనంతరం కరస్పాండెంట్ వుల్లారెడ్డి మాట్లాడుతూ.. గత ఇరవై ఐదు ఏళ్లుగా మెరుగైన చదువులను అందిస్తూ విజ్ఞాన్ మోడల్ హై స్కూల్ మంచి పేరు దక్కించుకుందన్నారు. వేయ్యి మంది విద్యార్థులు చదువుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో చదువులను కొనసాగించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు



అల్వాల్ మేజర్ న్యూస్: సర్కిల్ పరిధిలోని కానాజిగూడ లో ప్రసిద్ధ మైన మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం లో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అరుదైన అత్యంత విశిష్టమైన మరకతంతో మలచిన మరకత శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి 32 ఔషధీకృాఎత ద్రవ్యాలతో విశేష అభిషేకము, మోద. కములు, తేనెమల్లె తామ ర పుష్పాలతో లక్ష్మి గణ పతి మూల మంత్రం తది తర కార్యక్ర మాలు జరిగా యి.ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో యధావిధిగా చిలకలగూడ చౌరస్తా, బంజారాహిల్స్ బసవ తారకరామ క్యాన్సర్ ఆసుపత్రి దగ్గర అన్నార్తు లకు అన్న ప్రసాద విత రణ జరుగుతుందని తెలిపారు. ఆలయ అభి వృాఎద్ధికి ,అన్న ప్రసాద విరా ళాలు అంద చేయాలని కోరారు. వివరాలకై ఆల య కార్యాలయంలో సంప్రదించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

## బిజెపి నేతలు చింతల, గౌతమ్ రావు పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విజయ సంకల్ప యాత్రతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రరెడ్డి ఆరోపించారు. ఈ నెల 26 వ తేదీన విజయ సంకల్ప యాత్ర జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ కు చేరుకుంటున్న నేపథ్యంలో బీజేపీ నగర కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా చింతల రామచంద్రరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ ముందుకు వచ్చిందని చింతల రామ చందర్రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ ఈ నెల 26 వ తేదీన జూబ్లీహిల్స్, ఖైరతా బాద్ నియోజకవర్గాలలో జరిగే విజయ సంకల్ప యాత్రను జయప్రదం చెయ్యా లని గౌతమ్ రావు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, నేతలు రాజశేఖర్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.



మేజర్ న్యూస్, కాప్రా... యూజిడీ ,వాటర్ వర్క్స అధికారులతో శనివారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని డివిజన్ ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని ముందుగా ఆలోచించి వాటర్ వర్క్స అధికారులతో చర్చించారు. అనంతరం బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ పరిధిలోని డెక్కన్ కాలనీ, కుషాయిగూడ , ఓల్డ్ విలేజ్, శ్రీ గణేశ్ కాలనీ, , నేతాజీ నగర్ కాలనీ వివిద కాలనీలలో నీటీ సమస్యలు పై కాలనీ వాసులు ఇబ్బంది పడ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రస్తుతం కాలనీ పరిధిలో పనిచేయ్యకుండా ఉన్న పవర్ బోర్లను వెంటనే రిపైర్ చేయాలని, అవసరమైన కాలనీ లలో వాటర్ ట్యాంకుల ద్వారా నీరు అందచేయాలని అధికారులను కోరడం జరిగింది. ఈ సమావేశంలో వాటర్ వర్క్స అధికారులు సతీష్ రోహిత్ ,తదితరులు పాల్గొన్నారు.



హస్తినాపురం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డేరంగుల కృష్ణ కుమారుడి వివాహ విందుకు హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

**.. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

# మున్నూరు కాపులకు 5వేల కోట్లతో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



## - తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గా వున్న మున్నూరు కావులు రాష్ట్ర జనాభా లో 50 లక్షలకు పైగా ఉన్న తమ కులస్తులకు ఆర్థిక చేయూత నివ్వడం కోసం 5000 కోట్ల తో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రెండువేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని తెలంగాణ మున్నూరు కావు సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మున్నూరు కావు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్నూరు కావు సంఘం డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు ఎడ్ల రవికుమార్, మున్నూరు కావు యువత అధ్యక్షులు బండి సంజీవ్ తో కలిసి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన మున్నూరు కావు కులస్తులకు గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అంద లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మున్నూరు కావు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పొందుపరిచారని అందుకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కావు సంఘాలు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తుందని తెలిపారు. రాబోయే ఎంపీ ఎలక్షన్ కన్నా ముందు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు రెండు ఎకరాల భూమి, మూడు కోట్ల రూపాయలను కేటాయించి తమ జాతి విద్యార్థుల వసతి గృహాలు ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్వీ మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్నూరుకావు సంఘం యువజన విభాగం అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్, ఆరె దశరథం. పటేల్, తెలంగాణ మున్నూరుకావు సంఘం రాష్ట్ర కార్యదర్శి తేళ్ల హరికృష్ణ, కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జొన్నల సురేఖ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారి లత, ఉమారాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# యునిస్కాలర్స్ యూనివర్శిటీ యు.ఎస్ ఫెయిర్కు అనూహ్య స్పందన



సోమాజిగూడ/మేజర్ న్యూస్: యునిస్కాలర్స్ యూనివర్శిటీ ఫెయిర్ యు.ఎస్ ఫెయిర్ కు అనూహ్య స్పందన వచ్చిందనీ ,ఎక్స్పో సమయంలో తల్లిదండ్రులు మరియు పిల్లలు పదిహేను పైగా గుర్తింపు పొందిన అమెరికన్ విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల నుండి ప్రతినిధులతో నేరుగా సంభాషించే అవకాశం లభించిందనీ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత ఈవెంట్కు అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ మరియు ఇతర ప్రోగ్రామ్లపై ఆసక్తి ఉన్న విద్యార్థులు హాజరయ్యి తమకు కావాల్సిన సమగ్రమైన సమాచారాన్ని పొందినట్లు విద్యార్థులు వారి తల్లదండ్రులు తెలిపారు. అండర్ గ్రాడ్యుయేట్ నుండి డాక్టరేట్ డిగ్రీల వరకు, ఎక్స్పోలో పాల్గొన్న అమెరికన్ ఉన్నత విద్యా సంస్థలు వివిధ స్థాయిలలో అనేక రకాల విద్యా కార్యక్రమాలను అందిస్తున్నాయి. వివిధ ప్రోగ్రామ్లు మరియు ప్రవేశ అవసరాల గురించి నేరుగా ప్రశ్నలు అడిగే అవకాశం ప్రతినిధులు హాజరైన వారికి ఇచ్చారు. అదనంగా, యూని క్రెడ్ బ్యాంకర్ల సహకారంతో జరిపిన సంభాషణలు యునైటెడ్ స్టేట్స్లో చదువుకోవడానికి మరియు జీవించడానికి సంబంధించిన విద్యా రుణాలపై అవగాహనా కల్పించారు , యూనిస్కోలర్స్ బిజినెస్ హెడ్ రాజ్ నున్న మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం తమ కంపెనీ కి ఆనందంగా ఉందని, మరియు రీజినల్ మేనేజర్ రాజేష్ వెలమర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకున్నారని తెలిపారు.

# అధికారులు పోలీసులు అండదండలతో రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: సివిల్ వివాదంలో చైతన్య పూరి పోలీసులు అత్యుత్సాహం చూపిస్తు కోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తూ రెవెన్యూ , పోలీసుల అధికారుల అండతో తమ పై దౌర్జన్యం చేసి తమ స్థలాన్ని అక్రమనదారులు కబ్జా చేసారని బాధితులు ఆరోపిస్తున్నారు. మలక్ పెట లో బాధితుల నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట లోని ఫణి గిరి కాలనీలో రెండు ఎకరాల 14గుంటల స్థలం తమ కుటుంబం 1955లో ప్రభుత్వ ఆక్షన్ లో కొనుగోలు చేశామని వివరించారు. నాటి నుండి తాము ఆ స్థలంలో గడ్డి పెంచుతూ పాల వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. తమ స్థలం పై కన్నేసిన ఓ బడా వ్యాపారి మేఘనాథ్ అగర్వాల్ ఆ స్థలం నాది అంటూ కోర్టు ఆశ్రయించాడు. విచారించిన న్యాయస్థానం 2004లో పిటిషన్ కొట్టివేస్తు తమకు అనుకూలంగా తీర్పు వచ్చింది అని వారు చెప్పారు. ఈ మధ్య కాలం లో మేఘనాద్ అగర్వాల్ చనిపోవడం తో స్థలం తమాదంటూ మేఘనాద్ ఇద్దరు కుమారులు పవన్ అగర్వాల్ రాజేష్ అగర్వాల్ తమ రాజకీయ పలుకుబడితో పోలీసులు రెవెన్యూ అధికారుల అండతో కబ్జా చేశారు. ఈ నెల 21న భారీ పోలీసుల బలగాలతో పవన్ అగర్వాల్ రాజేష్ అగర్వాల్ గుండాలతో అక్రమంగా స్థలం లోకి ప్రవేశించి నిర్మాణాలను కూల్చివేసి నేలమట్టం చేయడం తో పాటు సిసి కామెరాలను ధ్వంసం చేశారు అని తెలిపారు. తాము ప్రశ్నించేందుకు వెళ్ళితే పోలీసులు తమ పై దాడి చేసి తమను అక్రమ అరెస్ట్ చేసి పల్లు పోలీస్ స్టేషలకు తరలించారని మహిళలను సైతం లెక్క చేయకుండా మగ పోలీసులు జుట్టు పట్టుకుని లాకెళ్లారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు మరియు రెవెన్యూ ఉన్నతాధికారులతో కుమ్మక్కై కబ్జా దారులు రెచ్చిపోయారని తెలిపారు. తమ నిర్మాణాలు కబ్జా దారులు కూల్చివేసి ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని తెలిపారు. పోలీస్ అధికారుల అక్రమాల పై ప్రజా పాలనలో సైతం ఫిర్యాదు చేశామని మీడియా కి వెల్లడించారు. కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిన రెవెన్యూ పోలీస్ అధికారులు ఇలా వ్యవహరించడం దారుణమన్నారు. కబ్జాదారుల కొమ్ముకాస్తున్న అధికారులను పోలీసుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పు ప్రకారం స్థలం తమకు అప్పగించాలని కోరారు...

**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT :: AT HYDERABAD**

I.A. No 4006 of 2023
IN
I.A. No4579 of 2022
IN
IA No: 1872 of 2019
IN
O.S.No: 252 of 2012

Between:
Hajra Anwar & another
.....Petitioners/Defendants No 2 & 3
AND
M/s Suguna Foods, Rep by its Managing Partner, A.Ashoksimha Reddy & another
..Respondents/ Plaintiff/Defendant No.1

To,
R2
P.Mohan Reddy S/o Krishna Reddy, Aged: 61 Years, Occ: Service, Office at Syndicate Bank, Registered office, A.K.Nagar, Nellore-524004.
.....Respondent No2/Defendant No 1

NOTICE

Please take notice that the petitioners/defendants No 2 & 3 above are filed the above petition under order IX rule 9 CPC, for restore the application IA No 4579 of 2022 by setting aside the dismissal order dated 13-06-2023. The Hon'ble court was pleased to posted the above case on 04-03-2024for your appearance or through your Advocate, if any in the said Court at 10:30 a.m. if you fail to attend the above Court on the said date the matter will be decided in your absence.

( BY ORDER OF THE COURT)

**MR. SUDHAKARRAO,** Advocate
Flat No 201, II Floor, DMR GOVIND KUTI
3-4-179, Lingampally, Kachiguda,
Hyderabad

## సినోప్సిస్ సాఫ్ట్ వేర్ సంస్థ సామజిక సేవ కార్యక్రమాలు

# అభినందనీయం

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు సినోప్సిస్ సాఫ్ట్ వేర్ సంస్థ వారి సౌజన్యంతో నిర్మాణ్ .ఆర్గ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ, 3 అదనపు తరగతుల గదులు, సైన్స్ లాబ్ పరికరాలు, గ్రీన్ బోర్డ్ లను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సినోప్సిస్ సంస్థ వారు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు సామజిక సేవ కార్యక్రమాలు చేయడం చాల అభినందనీయమని సమాజము కోసం ఎదో చేయాలనే తపన వలన సమాజ హితం సమాజ సేవలు చేయడం చాల గొప్ప విషయం అని, సినాప్సిస్ ఓదార్యం చాలా గొప్పది అని , ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుడదనే ఉద్దేశ్యంతో సినాప్సిస్ సంస్థ వారు ఎంతో ఔదర్యంతో పేద విద్యార్థులకు మేలు కలిగే విధంగా నేడు పాఠశాల ప్రాంగణంలో సోలార్ వ్యవస్థ ను 3 అదనపు తరగతుల గదుల నిర్మాణం చేపట్టడం జరిగినది అని, సైన్స్ ల్యాబ్ పరికరాలు,అన్ని తరగతి గదులలో కొత్త గ్రీన్ బోర్డు లు ఏర్పాటు చేయడం, వితరణ గా ఇవ్వడం చాలా గొప్ప విషయం అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు .సమాజం పట్ల సేవ చేయాలనే తపన సేవ చేయడానికి సినాప్సిస్ సంస్థ వారిని ఎల్లవేళలా ముందు ఉంటారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు.నాయకులు కూడా తమ ప్రాంత పరిధిలోని ప్రభుత్వ పాఠశాల లకు ఎదో ఒక రూపంలో సహాయం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృఎద్ధి లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పిలువునిచ్చారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సినోప్సిస్ సంస్థ డైరెక్టర్ నరేంద్ర,సీనియర్ మేనేజర్ నర్సింహ , నిర్మాణ్ సంస్థ కో ఆర్డినేటర్ అనురాధ, భార్గవ రామ్, భగవాన్ , ప్రధానోపాధ్యాయురాలు వసుంధర దేవి , ఉపాధ్యాయులు బాల్ రెడ్డి ,మదన్ మోహన్ సత్యనారాయణరావు,వీణ ,గౌసియా, మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, చంద్రిక ప్రసాద్,మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా ,స్వరూప, ముజీబ్, రోషన్, తిమ్మరాజు, శ్రీ శైలం, రామకృఎష్ణ,గోల్కొండ రాజు, సాయి, శివ ముదిరాజ్, నరేష్ , చిరు, బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆకస్మిక తనిఖీలు, వరుస పర్యటనలతో కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రజా ప్రతినిధిగా ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం స్ట్రీట్ నెంబర్ 15 లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులను, టీచర్లను అడిగి పాఠశాలలోని వసతులపై ఆరా తీశారు. భవనం చాలా పాతది కావడం, అడ్డదిడ్డంగా పెరిగిన చెట్లతో భవనము కూలే ప్రమాదం ఉన్నట్లు టీచర్లు తెలిపారు. వీటిని పరిశీలించిన కార్పొరేటర్ ఎమ్మెల్యే నాగేందర్, ప్రభుత్వ అధికారుల పరిశీలనకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం తాగే వాటరు , మౌలిక వస్తువులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు. బాధ్యతాయుతమైన పౌరులు పాఠశాలలో తయారు కావాలంటే మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని నొక్కి చెప్పారు. త్వరలో ఉపాధ్యాయులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు కృఎషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఎం విజయలక్ష్మి, డిప్యూటీ ఐఓఎస్ లక్ష్మణ్ సింగ్, ప్రధానోపాధ్యాయులు ఎం సుజాత, ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మురళి, ఇంచార్జ్ నవీన దేవి , టిఆర్ఎస్ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పల ఆంజనేయులుకి ఘనంగా జన్మదిన వేడుకలు

### అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ..



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పుల ఆంజనేయులు పుట్టినరోజును తన స్వగృఎహంలో స్నేహితు లందరూ కలిసి ఘనంగా పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ... స్నేహం అనేది కుల మతాలకు అతీతమైనది చిన్న పెద్ద రంగు రూవుతో సంబంధం లేనిది స్నేహం , మంచి స్నేహితులు ఉంటే అన్నీ ఉన్నట్టే అంటూ, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమనికి..పద్మ పాండు రంగం, నక్క రమేష్ , దేవరుప్పుల బాలకృఎష్ణ, తండు అంజయ్య గౌడ్, దేవరప్పల కుమార్, దేవరుప్పల విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, పూజారి సోమయ్య గౌడ్, హంశరమ్ ,ఆర్టీసీ రాములు , పోలీసుసత్తయ్య మిత్రబృఎందం పాల్గొన్నారు.





## మార్చి 2న టీ హబ్‌లో స్టూడెంట్ సమ్మిట్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భవిష్యత్ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఏ విధంగా నిలదొక్కుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే నిమిత్తం మార్చి 2న టీ హబ్ లో స్టూడెంట్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమాజిగూడ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని స్టూడెంట్ ట్రైబ్ సంస్థ నిర్వాహకులు చరణ్, వరుణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ పూర్తి అయిన అనంతరం వాటిలో ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలపై నిరంతరం అవగాహన కల్పించే నిమిత్తం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్టూడెంట్ అన్ కాన్ఫరెన్స్ పేరుతో నిర్వహిస్తున్న సమ్మిట్ కు సుమారు 2000 మంది విద్యార్థులు హాజరు అవుతారని తెలిపారు. దేశంలోని ప్రముఖ ప్రొఫెసర్లు హాజరై ప్రసంగిస్తారని చెప్పారు.

### బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అఖండ దీపం ప్రారంభం



అల్వాల్, మేజర్ న్యూస్ : అల్వాల్ పట్టణ పరిధిలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శనివారం పౌర్ణమి పురస్కరించు కుని అఖండ దీపం ప్రారంభించారు. ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించిన ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్వార్ మాట్లా డుతూ...ప్రతి రోజు భక్తులు అఖండ దీపం లో నూనెను పోసి ఎప్పుడు వెలిగే విధంగా చూసుకో వాలని సూచించారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘు పంతు లు, సురేందర్ రెడ్డి, శివ రామకృఎష్ణ, రామచంద్రరావు, రామారావు, నరేష్, రామ్ తదితరులు పాల్గొ న్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృఎషి చేస్తామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విదంగా నిజాంపేట్ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్ ఎమ్మెల్సీని కలిసి వివాహ వేడుకకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బంజారా క్రీడాకారుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాం

▶▶ ఎల్బీ స్టేడియంలో ప్రారంభమైన సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ▶▶ 70 ఏళ్ల తర్వాత బంజారా క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా ప్రారంభం ▶▶ సేవాలాల్ మహారాజ్ క్లబ్ పేరుతో 33 జిల్లాల్లో క్రీడలు నిర్వహిస్తున్నాం ▶▶ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతల ▶▶ మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు సభావత్ రాములు నాయక్ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని వురస్కరించుకొని ఎల్బీ స్టేడియంలో సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ –024 ను మాజీ ఎమ్మెల్సీ ,టీపీసీసీ ఉపాధ్యక్షులు, టిఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ రాములు నాయక్ శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. బంజారా జాతిలోని క్రీడాకారులను మరింత నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు మూడు రోజులపాటు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. సేవాలాల్ మహారాజ్ క్లబ్ పేరుతో రాష్ట్రంలోని 33 జిల్లాలలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ ,వెయిట్ లిఫ్టింగ్ ,కుస్తీ పోటీలలో బంజారా యువకులను తీర్చిదిద్దుతామని అన్నారు. సేవాలాల్ జయంతిని వురస్కరించుకొని 24 ,25 ,26 తేదీలలో ఈ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముగింవు వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేస్తారని వెల్లడించారు. ప్రథమ బహుమతి లక్ష రూపాయలు, రన్నర్ కు 50 వేల రూపాయలు అందజేయనున్నట్లు చెప్పారు. నాగర్ కర్నూల్, ఇబ్రహీంపట్నం జట్ల మధ్య ప్రారంభ మ్యాచ్ ను జరిపించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదావు 16 జట్లు ఈ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. బంజారా యువకులకు నిరంతరం క్రీడలలో తాము శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. సేవాలాల్ జయంతికి నిధులను రూ 2 కోట్లకు పెంచి అధికారికంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృఎతజ్ఞతలు తెలిపారు. 70 సంవత్సరాల తర్వాత తాము బంజారా యువకులకు ప్రత్యేకంగా క్రీడా పోటీలను ప్రస్తుతం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. క్రీడల ప్రారంభానికి విచ్చేస్తున్న అతిథులను మహిళల కోలాటం, గిరిజన దప్పు వాయిద్యాలతో ఆహ్వానించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సీనియర్ సైంటిస్ట్ వెంకట్ నాయక్, ఇన్స్పెక్టర్ కాశీరాం నాయక్, సి టి ఓ భీమ్లాల్ నాయక్, ఆల్ ఇండియా ఎస్టి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీమన్నారాయణ, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సి/టిఆర్టిలో ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ పోస్టులను ప్రకటించాలి

### మంత్రి జూపల్లికి వినతి పత్రం అందజేసిన ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ నిరుద్యోగ అసోసియేషన్ ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే మెగా డిఎస్సి/ టిఆర్టి లో ఖాళీగా ఉనన ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను ప్రకటించాలని తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ నిరుద్యోగ అసోసియేషన్ ప్రతినిదులు కోరారు. ఈ మేరకు మంత్రి జూపల్లిని కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్వహించే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ అండ్ బిఎఫ్ఎ, ఎంఎఫ్ఎ కోర్సులను పూర్తి చేసిన అభ్యర్థులు రాష్ట్రంలో దాదాపు లక్షకు పైగా ఉన్నారని, తమకు ప్రభుత్వం నుండి గాని, ప్రైవేట్ రంగాలలో కానీ ఉపాధి లేక కళను నలుగురికి పంచే అవకాశం లేక రోడ్డున పడ్డామని ఈ సందర్భంగా వారు మంత్రికి వివరించారు. కళను నమ్ముకున్న అభ్యర్థుల జీవితాలుఅత్యంత ప్రమాదకర స్థితిలో కొనసాగుతున్నాయని, గత 30 సంవత్సరాలనుండి డిఎస్సిలో డ్రాయింగ్ పోస్టుల ఊసే లేదని వారు వాపోయారు. నిరుద్యోగ అభ్యర్థులపై ప్రభుత్వం దయచూపి ప్రభుత్వం నిర్వహించే మెగా డిఎస్సి/టిఆర్టి లో డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను ప్రకటించి కళారంగానికి ఊపిరి పోస్తు, కళను నమ్ముకున్న నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలలో వెలుగులు నింపాలని ఈ సందర్భంగా వారు మంత్రికి అందజేసిన వినతి పత్రం లో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ నిరుద్యోగ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నె రాజన్ చంద్ర, వర్కింగ్ ప్రసిడెంట్స్ యం. అశోక్కుమార్, యం. రాజుయాదవ్, ఉపాధ్యక్షులు షాహెదాబేగం, బి. రాజశ్రీ, కె. అనిల్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఎండి వాహెద్ అలీ, స్టేట్ ట్రెజరర్ ఎన్. నందిని, స్టేట్ అసోసియేషన్ ప్రసిడెంట్స్ హరి, కె. సంజీవ్, రామస్వామి, స్టేట్ జాయింట్ సెక్రటరీలు చిన్న నర్సింహ్మలు, సాయి చంద్, ఆర్.లవకుమార్, మహిళా కార్యదర్శులు యండి రఫీనజీమా, ఎ. స్వాతి, మాధవి, అన్నపూర్ణ, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్‌లో లాడియా డైమండ్ స్టోర్‌ను ప్రారంభించిన మంజుల ఘట్టమనేని



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తనకు ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ అంటే తనకు ఎంతో ఇష్టమని స్వచ్ఛమైన డైమండ్లకు ఏ మాత్రం తీసిపోకుండా తక్కువ డబ్బులతో ఎక్కువ జ్యువెలరీని తీసుకోవచ్చని సినీ హీరో మహేష్బాబు సోదరి, నటి మంజుల ఘట్టమనేని అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లో లాడియా పేరుతో

### ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీతో ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి

నూతనంగా ఏర్పాటు చేసినా లార్జెస్ట్ ల్యాబ్ గ్రోన్ డైమండ్ స్టోర్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ తనకు డైమండ్ జ్యువెలరీ అంటే ఎంతో ఇష్టమైనప్పటికీ వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉండేదని కానీ ల్యాబ్గ్రోన్ డైమండ్ వల్ల ఎక్కువ రకాలను తీసుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. ఒక డైమండ్ తయారు కావాలంటే సహజవనరులను ఎంతో పాడు చేయాల్సి ఉంటుందని అలా కాకుండా ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. ఇలాంటి డైమండ్స్ అంటే తనకు ఎంతో ఇష్టమని ఆమె అన్నారు. హైదరాబాద్లో ఇంత పెద్ద స్థాయిలో స్టోర్ ఏర్పాటు కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ డైమండ్ రంగంలో ఒక కొత్త రెవల్యూషన్ తీసుకొచ్చింది ల్యాబ్ గ్రోన్ జ్యువెలరీ అని అన్నారు. ప్రకృఎతికి హానీ చేయకుండా ల్యాబ్లో మనకు నచ్చినవిధంగా దీన్ని తయారు చేయడం గొప్ప విషయం అన్నారు. దీని వల్ల పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజా, అఖిల్, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కర్క పెంటయ్య



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండిరమేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు పీజేఆర్ శిష్యులు కర్క పెంటయ్య, కార్మిక విభాగం నాయకులు కర్క నాగరాజులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతు వీరి చేరికతో కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.యన్.టి.యు.సి నాయకులు జనక్ ప్రసాద్, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, సూరజ్ కుమార్ తివారి, సాధు ప్రతాప్ రెడ్డి, అశోక్, కర్క మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం సమయంలో ముస్లిం మహిళలకు నమాజ్‌కు అనుమతి ఇవ్వాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐఎస్ సదన్ లోని కె.వి.ఆర్ కళాశాలను యాఖుత్ వుర నియోజకవర్గం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ సందర్శించారు.స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మహిళలను కళాశాలలో కళాశాల యాజమాన్యం నమాజ్ చదవనివ్వడం లేదని తమ దృఎష్టికి రావడంతో కళాశాల యాజమాన్యంతో మాట్లాడి మధ్యాహ్నం భోజనం వేళలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా నమాజ్ చేసుకున్నట్టుకు అనుమతి ఇవ్వాల్సిందిగా కాలేజీ యాజ్యమానాని కోరారు.

## కాలనీల్లో సమస్యలు పరిష్కరించండి

### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి విన్నవించుకున్న కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాలనీ వాసులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కోరారు. శనివారం కార్పోరేటర్ మర్యాద పూర్వకంగా కలిసిన కాలనీ వాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో పర్యటించి దశల వారిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి రామచారి, గౌరవాధ్యక్షులు వెంకటేష్, సలహాదారులు బిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 24న మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతీయ విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఎడ్యుకేషన్ మలేషియా గ్లోబల్ సర్వీసెస్ (ఈఎంజీఎస్) ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన బేగంపేట్లోని వివంతలో మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తుంది. ఇది భారతదేశంలో మొట్టమొదటి స్టడీ ఇన్ మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్. ఈ ఈవెంట్కు మలేషియాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు వస్తున్నాయి. అకడమిక్ ఎక్సలెన్స్, సాంస్కృతిక వైవిధ్యానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఈవెంట్కు వచ్చే సందర్శకులు ఆయా సంస్థలతో కనెక్ట్ కావడానికి, వివిధ విద్యా కార్యక్రమాలను అన్వేషించడానికి, మలేషియాలో అందుబాటులో ఉన్న స్కాలర్షిప్స్, కెరీర్ అవకాశాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. మలేషియాలో విద్యనభ్యసించడానికి ఆసక్తి ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు మలేషియా ఉన్నత విద్యా సంస్థలను సందర్శించి, అక్కడికక్కడే ఆఫర్ లెటర్లను పొందే అవకాశం కలదు. ఆసియా పసిఫిక్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ (ఏపీయూ), సన్వే విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కెబాంగ్సాన్ మలేషియా (యూకేఎం), తుంకు అబ్దుల్ రెహమాన్ యూనివర్శిటీ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ (టీఏఆర్ యూఎంటీ), యూసీఎస్ఐ విశ్వవిద్యాలయం, మణిపాల్ యూనివర్సిటీ కాలేజ్ మలేషియా, సైబర్జయ విశ్వవిద్యాలయం (యూవోసీ), పెనిన్సులా కళాశాల ఉన్నాయి. భారతదేశంలో స్టడీ ఇన్ మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్తో కలిసి వర్కింగ్ విజిట్లో భాగంగా ఈఎంజీఎస్ భారతదేశంలోని అధికారులను కలిసింది. మలేషియా అంతర్జాతీయ విద్యార్థుల కోసం విస్తారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. అండర్ గ్రాడ్యుయేట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు వివిధ ప్రోగ్రామ్లను అందిస్తోంది. మలేషియా విశ్వవిద్యాలయాలు మొబిలిటీ, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్లు, ట్విన్నింగ్ ప్రోగ్రామ్లను కూడా అందిస్తాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.

# నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ వలారస్ 2కె24 ముగింపు వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఫార్మసీ కళాశాలలో సాంకేతిక అభివృద్ధిలో భాగంగా నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ వలారస్ 2కె24 ఈవెంట్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు సాంకేతిక పరమైన ఆవిష్కరణలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంకేతికపరమైన ఆవిష్కరణలు ప్రదర్శించడం జరిగింది. వీటిలో ముఖ్యంగా రోబోటిక్స్, కోడింగ్ అండ్ డీబగ్గింగ్, బిల్డింగ్ ఆర్కిటెక్చర్, బిజినెస్ ఈ సమ్మిట్, పేపర్ ప్రజెంటేషన్, వెల్డింగ్, బ్యాటరీ వెహికల్స్, బ్లడ్ టెస్ట్ అండ్ ఐ చెకప్, ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మీద సాంకేతిక అభివృద్ధిలో వాటి యొక్క ప్రాముఖ్యతను ఆవిష్కరించారు. కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ ఈ టెక్నికల్ ఫెస్ట్ లో వివిధ రాష్ట్రాల నుండి ఇంజనీరింగ్ విద్యార్థుల వినూత్న ఆలోచనలు, వారి సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించడానికి అనేక టాప్ క్లాస్ ఈవెంట్లు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పి కిషన్, ఇండియన్ రోబోటిక్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి అను శ్రేయ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె వెంకటేశ్వర రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ మురళి ప్రసాద్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్నబ్ మాలిక్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# కోరిన కోరికలు నెరవేర్చే ఆంజనేయుడు : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల ధైర్యాన్ని ప్రసాదిస్తాడని, కోరిన కోరికలను నెరవేరుస్తాడని, ఆంజనేయుడు సాక్షాత్తు రుద్రాంశ సంభూతుడని, భోళాశంకరుడు వలే ఆయన కేవలం భక్తికి పొంగిపోతాడని, రామనామ కీర్తనకు ఆయన సంతోషించి, అనుగ్రహిస్తాడని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శనివారం గాజులరామారం డివిజన్ పరిధి ఎన్టీఆర్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వీనస్ ఎంక్లేవ్ లో శ్రీ భూదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ గొల్లకేతమ్మ, బలిజమేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవ జాతర వేడుకలు వైభవంగా నిర్వహించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, కాలనీ వాసులు శంభీపూర్ లోని కార్యాలయంలో బీఅర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ నెల 26వ తేదీ నుండి దుందిగల్ గ్రామంలో జరగబోయే శ్రీశ్రీశ్రీ గొల్లకేతమ్మ, బలిజమేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవ జాతరలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్, కౌన్సిలర్ జక్కుల క్రిష్ణ యాదవ్, కౌన్సిలర్ జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్ లు ఆహ్వానించారు.





# స్వచ్ఛమైన డైమండ్స్ అంటే నాకు ఎంతో ఇష్టం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లో లాడియా పేరుతో నూతనంగా ఏర్పాటు చేసినా లార్జెస్ట్ ల్యాబ్ గ్రోన్ డైమండ్ స్టోర్ ను ప్రారంభించిన సినీ హీరో మహేష్బాబు సోదరి, నటి మంజుల ఘట్టమనేని ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ తనకు ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ అంటే తనకు ఎంతో ఇష్టమని స్వచ్ఛమైన డైమండ్లకు ఏ మాత్రం తీసిపోకుండా తక్కువ డబ్బులతో ఎక్కువ జ్యువెలరీని తీసుకోవచ్చని. తనకు డైమండ్ జ్యువెలరీ అంటే ఎంతో ఇష్టమైనప్పటికీ వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉండేదని కానీ ల్యాబ్గ్రోన్ డైమండ్ వల్ల ఎక్కువ రకాలను తీసుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. ఒక డైమండ్ తయారు కావాలంటే సహజవనరులను ఎంతో పాడు చేయాల్సి ఉంటుందని అలా కాకుండా ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. ఇలాంటి డైమండ్స్ అంటే తనకు ఎంతో ఇష్టమని ఆమె అన్నారు. హైదరాబాద్లో ఇంత పెద్ద స్థాయిలో స్టోర్ ఏర్పాటు కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంజుల ఘట్టమనేని అన్నారు.. కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ డైమండ్ రంగంలో ఒక కొత్త రెవల్యూషన్ తీసుకొచ్చింది ల్యాబ్ గ్రోన్ జ్యువెలరీ అని అన్నారు. ప్రకృతికి హానీ చేయకుండా ల్యాబ్లో మనకు నచ్చినవిధంగా దీన్ని తయారు చేయడం గొప్ప విషయం అన్నారు. దీని వల్ల పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజా, అఖిల్, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు లేనిదే పార్టీకి మనుగడ ఉండదు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, కార్యకర్త లేనిదే పార్టీ మనగడ ఉండదని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శివ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును శంభీపూర్ కార్యాలయంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపారాయుడు నగర్ లోని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవ సందర్భంగా పాపి రెడ్డి నగర్ కాంటేసటెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవ కార్యక్రమాలు నరసింగరావు, దొంతిరి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డితో పాటు పలువురి ఆలయ కమిటీ నివాళులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వెంకట్ రావు, భాస్కర్ రావు, మాదారం దేవేందర్రావు, తిరుపతిరావు ఇతర కమిటీ సభ్యులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 13 కోట్ల తెలుగుజాతి  ఒక్కటి అవ్వాలి

## - మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు జాతి హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం ఉమ్మడిగా నాయకులందరూ పోరాడాలి, ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు, అలాగే పెట్రోలియం లో 50% వాటా సింగరేణి గనుల కోసం తెలుగు జాతి అంతా ఒక్కటై  పోరాడాలని హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్క్లబ్లో జరిగిన సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరమ్ ఫౌండర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణ గోదావరి బేసిన్లో మొన్ననే ముడిచమురు ఉత్పత్తి మొదలైందని 50% వాటా స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రాలకు రావాలని అదేవిధంగా విశాఖ ఉక్కు కోసం తెలుగు జాతి మొత్తం ఆత్మార్పణం చేసి సాధించుకున్నామని  వాటికోసం మరియు సింగరేణి భూగర్భ గనులకు రాష్ట్ర ప్రభుత్వాలకి అధికారం ఉండాలని విషయంపై ఉమ్మడిగా పోరాడాలని కోరారు. మోడీ గారు తమ గుజరాత్ కి తీసుకెళ్ళి పోతున్న గ్యాస్ తో తెలంగాణలో ఇంటింటికి వంటగా చేస్తామని అన్నారని ఆ ప్రతిపాదన ఏమైంది అని అన్నారు కేజీ బేసిన్లో ఉన్న గ్యాస్ మీద హక్కు ముందు తెలుగుజాతి దేనని అన్నారు. తెలంగాణలో కూడా తాము కోవిడ్ సమయంలో అలాగే ఇతర సమయాలు హెల్త్ క్యాంపులు నిర్వహించామని తెలుగుజాతి మొత్తం ఈ ప్రపంచంలో గొప్పగా ఉండాలని తన ఉద్దేశం అని అన్నారు. రైల్వే బడ్జెట్ లు దగ్గర్నుంచి ప్రతిదానిలో ఆంధ్రప్రదేశ్కి తెలంగాణకి గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో తీరని అన్యాయం జరిగిందని అన్నారు. జై భారత్ పార్టీ నేషనల్ పా ర్టీ అధ్యక్షులు, మాజీ సిబిఐ జెడి వీవీ లక్ష్మీనారాయణ  మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా తెలంగాణకి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఖమ్మం బయ్యారం ఫ్యాక్టరీ ఇవన్నీ అమలు చేయలేదని రెండు రాష్ట్రాల కోసం తాము పోరాడుతామని అన్నారు.ఓయూ లా కాలేజీ మాజీ డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని ఇవాళ తెలంగాణ రాష్ట్రం విడిపోయింది దీని కోసమా అన్న ఆవేదన వ్యక్తం చేశారు సమైక్యాంధ్ర పార్టీ అధ్యక్షుడు కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అందరు కలిసి పోరాడిన సమయం ఇదేనని అన్నారు ఆంధ్ర ఇంట్రెక్చుర్స్ ఫొరం కు చెందిన అలహరి వెంకటేశ్వరరావు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కాదు మొత్తం తెలుగుజాతి తమ సంస్కృతిని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి ఢిల్లీలో ఉన్న అహంకారులపై పోరాటం చేయాలన్నారు.

# విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో జాతీయ సదస్సు






నిజాంపేట్ మేజర్ న్యూస్ :    విజ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాలలో  సాంకేతిక యుగంలో మహిళా పారిశ్రామి కవేత్తల సాధికారితపై శుక్రవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా  డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ విచ్చేసారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడు తూ  మహిళ పారిశ్రామికవేత్తల బహుళ అవకా శాలను పొందుతూ, సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనికి పరిష్కారంగా వారిని సాంకేతికంగా నిపుణులుగా తీరుస్తూ చట్టాల లో మార్పులు జరగాలని వివరించారు. విజ్ఞాన జ్యోతి కార్యదర్శి శేషగిరిరావు మాట్లాడు తూ రాబోవు అంతర్జాతీయ మహిళా దినోత్స వానికి ముందుగానే పారిశ్రామికవేత్తల సాధికా రిక పై జాతీయ సదస్సు నిర్వహించడం ఆనందకరమైన విషయం అన్నారు. కళాశాల ప్రధానోపాధ్యా యురాలు డాక్టర్ అరుణ మాట్లాడుతూ మహిళలు చాలా శక్తివంతులని వారి నిరంతర కృషి సామాజిక ఉన్నతికి మూలం అని తెలిపారు. కళాశాల చైర్మన్ వి రాజశేఖర్ మాట్లాడుతూ విజ్ఞాన జ్యోతి సంస్థ లాభాపేక్ష లేకుండా వివిధ స్థాయిలో విద్యాబోధన చేస్తూ విద్యారంగ అభివృద్ధికి తోడ్పడుతుందని కొనియాడారు. విజ్ఞాన జ్యోతి మాజీ ముఖ్య కార్యదర్శి డాక్టర్ డి ఎన్ రావు మాట్లాడుతూ పారిశ్రామిక క్షేత్రములో మహిళలు అవకాశాలను అందుకొని విన్నూత ప్రయోగాల ద్వారా అద్భుతాలను సాధించాలని సూచించారు. విజ్ఞాన జ్యోతి సంస్థల అధ్యక్షులు డి సురేష్ బాబు మాట్లాడుతూ ఒకప్పుడు పురుషులకు మాత్రమే అనుకూలమైన పరిస్థితులు ఉండేవని, కానీ ప్రస్తుతం అది మారి అన్ని వ్యవస్థలలో మహిళలే రాణిస్తున్నారని వివరించారు. అనంతరం కళాశాల అధ్యక్షులు డాక్టర్ విజయప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం ఎంతో అభివృద్ధి సాధించి నప్పటికీ ఇంకా మనం మహిళా సాధికారితపై సాధించాల్సినది ఎంతో ఉందని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ శ్రీరాములు తన ప్రసంగంలో మహిళలు ఎదుర్కొం టున్న వివక్షతపై తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థలకు పారిశ్రామిక సంస్థలకు చెందిన పలువురు విద్యావేత్తలు నిపుణులు మహిళా పారిశ్రామికవేత్తల సాధికారిత అని అంశముపై తమ తమ అభిప్రాయా లను ఆలోచనలను విద్యార్థులతో పంచుకున్నారు.

# సత్వరమే ఇంటర్ హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచాలి

## ఇంటర్ బోర్డు డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన చెన్నోజు శ్రీనివాసుల

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఇంటర్మీడియట్  హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచాలని కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జెఎసి ప్రతినిధులతో కలిసి ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో డైరెక్టర్ శ్రుతి ఓజాకు వినతి పత్రం అందజేశారు. కళాశాలల యాజమాన్యాల నియంత్రణ లేని ఫీజుల దోపిడి విషయంలో చర్యలు తీసుకోవాలని, యాజమాన్యాల కు 20 రోజుల ముందే హాల్ టికెట్లు అందుబాటులో ఉంచి విద్యార్ధులకు మాత్రం పరీక్ష ముందు రోజు వరకు అందుబాటులో ఉంచకపోవడం వల్ల పేద, బడుగు బలహీనవర్గాల విద్యార్ధులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వివరించారు. సత్వరమే ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంచాలని, ఫీజుల నియంత్రణ చేపట్టాలని కోరారు. బోర్డు ద్వారా వివిధ ప్రసార మాధ్యమాలలో హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొని నేరుగా పరీక్షాసెంటర్‌కు వెళ్లే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకోసం



కళాశాల ప్రిన్సిపాల్ సంతకాలు అవసరం లేదనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇంటర్ బోర్డుతీసుకోవాలని కోరారు. స్పందించిన డైరెక్టర్ హాల్ టికెట్లు ఆన్ లైన్‌లో ఉంచే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా చెన్నోజు శ్రీనివాసులు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో అనపోసల వెంకటేశం, బచ్చు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : : నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘ మహిళా కార్యవర్గ సమావేశం శనివారం నిజాంపేట రోడ్డులోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం మహిళా ప్రతినిధులు మాట్లాడుతూ మార్చి 3 వ తేదీన సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు, పెద్ద  ఎత్తున మహిళలు  హాజరై దిగ్విజయం చేయాలని కోరారు. సామాజిక సేవలను  విస్తృతంగా నిర్వహిస్తున్న పీఎస్ఎస్వీ ప్రసాద్ మల్కాజ్గిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీలో ఉంటున్నందున సంఘం తరవున సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శంకర్శర్మ, నర్సింహారావు, జ, మహిళా విభాగం కార్యదర్శి భువనేశ్వరి, కల్యాణి, జయశ్రీ, కుమారి తెన్నేటి  రమణ తదితరులు పాల్గొన్నారు.

## 'లంబాడీల సమస్యల పరిష్కారానికి కృషి'-ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్,మేజర్న్యూస్ః బాగ్లింగంపల్లి  లంబాడి బస్తీలో సేవాలాల్ 285వ మహారాజ్ జయంతి వేడుకలు జరిగాయి.ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యవనేత ముఠాజయసింహ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంజయ్‌నా యక్, భిక్షునాయక్,కళ్యాణ్ ,దేవేందర్‌నాయక్,బాలాజీనాయక్‌లు  పాల్గొన్నారు. భోజుమ హరాజు బస్తీవాసులుకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా బస్తీవాసులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు కావాలని కోరారు.150మందికి పైగా ఇళ్ళు లేక గుడ సెల్లో ఉన్నామన్నారు.సేవాలాల్ గుడి కావాలని బస్తీవాసులుకోరారు.దీనికి ఎమ్మెల్యే ముఠాగోపాల్ సానుకూలంగా  స్పందించారు.లంబాడీలసమస్యల  పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని,పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.



కాప్రా..మేజర్ న్యూస్,  ఈసీఐఎల్ లోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో శని వారం విజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాని పాఠశాల డైరెక్టర్  పద్మశ్రీ ప్రారంభించారు పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాలైన ప్రాజెక్టులను ప్రదర్శించారు,విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రయోగాలు పలువురిని ఆకర్షించాయి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య తో పాటుగా క్రీడలు  విజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులులో దాగి వున్న ప్రతిభా ప్రదర్శించడం వల్ల తమ అనుకున్న లక్ష్యం గా ప్రయాణించడం జరుగుతుందని ప్రతి విద్యార్థిని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లి రానున్న రోజుల్లో ఉన్నతమైన శిఖరాలు చేరే విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తయారు చేస్తారని ఆమె తెలిపారు , ఈ కార్యక్రమంలో టీచర్స్ ,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## 2సంజీవ ఆంజనేయ స్వామి ఆలయ  వార్షికోత్సవంలో పాల్గొన్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపారాయుడు నగర్ లోని సంజీవ ఆంజనేయ స్వామి ప్రథమ వార్షి కోత్సవం సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు  గొట్టి ముక్కల వెంకటేశ్వర రావు ఆంజనేయ స్వామి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అర్షనపల్లి దామోదర్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు చౌదరి వెంకట రావు, నర్సింగ్ రావు, మునగాల ఉదయ్ రావు, దేవేందర్ రావు, భాస్కర్ రెడ్డి, కిరణ్ రావు, అరుణ్, కిషన్ రావు, భాస్కర్ రావు పాల్గొన్నారు.

# డిఆర్ఎఫ్ కాఫీ బుక్‌ను విడుదల చేసిన మేయర్





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కాఫీ టేబుల్ బుక్ నీ మేయర్ గద్వాల్ విజయ్ లక్ష్మి శనివారం ఆమె ఛాంబర్ లో విడుదల చేశారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. డిజాస్టర్ రెస్పాండ్ ఫోర్స్ కాపీ బుక్ లో డిజాస్టర్ పై చేపట్టిన కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు దోహద పడుతుంది వర్ష కాలంలో సంభవించిన వరదల సమయంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఈదురు గాలులకు చెట్లు విరిగిపోయి పడ్డప్పుడు భవనాలు కూలిపోయినప్పుడు ఇతర ప్రమాదాల సమయంలో జిహెచ్ఎంసి డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సేవలు అందించింది. దేశంలో మరి నగరానికి లేనివిధంగా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సును ప్రభుత్వం 2018 న జిహెచ్ఎంసి లో ఏర్పాటు చేసింది. అదే స్పూర్తితో తెలంగాణలోని పలు నగరాల్లో డిఆర్ఎఫ్ ఏర్పాటు చేసింది ప్రభుత్వం వారందరికీ జిహెచ్ ఎంసి డిఆర్ఎఫ్ అధికారులు శిక్షణను ఇచ్చారు. ప్రస్తుతం ,27 బృందాలు ఉండగా మరో 3 బృా ఎందాలను ఏర్పాటు కు ప్రతి సాధించారని మేయర్ ఈ సందర్భంగా వివరించారు ఈ సందర్భంగా ఈ వి డి ఏం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఫైర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి భారీగా నిధులు

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**
**ఈసీఐఎల్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**



మేజర్ న్యూస్, కాప్రా.. ఉప్పల్ నియోజకవర్గం అభివృాఎద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృాఎషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మందుల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఈసీఎల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలనే రూ. 10 కోట్ల నిధులను అభివృాఎద్ధి పనుల కోసం కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని జంక్షన్ల అభివృాఎద్ధి కోసం కూడా నిధులను మంజూరు చేసినట్లుగా చెప్పారు. ఈసీఐఎల్ జంక్షన్ కు రూ.1.05కోట్లు, రాధిక జంక్షన్ కు రూ.90లక్షలు, ఎన్. ఎఫ్. సి చౌరస్తాకు రూ.66లక్షలు, మల్లాపూర్ చౌరస్తాకు రూ.1.13కోట్లు, నాచారం జంక్షన్ రూ.55 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో కాప్రా ,చెర్లపల్లి కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి ,మాజీ కార్పొరేటర్ ధన్పల్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘువ రెడ్డ ,అంజి రెడ్డి ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ,పెద్ది సీను ,కృాఎష్ణ రెడ్డి ,పెద్ది నాగరాజ్ ,ప్రసాద్ ,అజీజ్ ,విట్టల్ ,శివ ,పూర్ణ ,రాకేష్ ,రమాకాంత్ ,శ్రీకాంత్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివ పూజా మహోత్సవ వేడుకలు



గాజులరామారం మేజర్ న్యూస్ : 125-గాజుల రామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికా ర్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం) ఆవరణలో దూదిమెట్ల సోమేశ్ యాదవ్ శివ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివ పూజా మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకా నంద ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదని, ఆ దేవదేవుడి కరుణా కటాక్షాలతో గత 23 సంవత్సరాలుగా నిర్విరామంగా శివ మహా పడిపూజ కార్యక్రమం ఇంతటి వైభవోపేతంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆ దేవదేవుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం అడిగిన వెంటనే దేవాలయ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యే కేపీ. వివేకానందను శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం) వ్యవస్థాపక ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ సత్కరించారు. దేవాలయ అభివృాఎద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, వుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.



# దినకర్ నగర్‌లో సమస్యలు పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి



అల్వాల్, మేజర్ న్యూస్ : వెంకటాపురం డివిజన్ పరిధిలోని దినకర్ నగర్ రోడ్డు నెంబర్ 11 లో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిం చాలని కాలనీ వాసులు కోరారు. శనివారం బీఆర్ ఎస్ సీనియర్ నేత అనిల్ కిశోర్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలనీ వాసులు తనకు విన్నవిం చిన సమస్య పరిష్కా రానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించ నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దినకర్ నగర్ కాలనీ వాసులు కృాఎష్ణా రావు, విజయ్ గౌడ్, అమర్ నాథ్, మోసిన్, విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# దీప్తి శ్రీనగర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ 2024....

# విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ కాలనీ పార్క్ లో దీప్తి శ్రీనగర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ 2024 నిర్వహించారు. దానిలో భాగంగా విన్నర్స్ గా కేపీ కంగారు, రన్నర్స్ గా మాస్టర్ బ్లాస్టర్స్ సెకండ్ రన్నరఫ్ గా చౌదరి వారియర్స్ విజయం సాధించారు.ఈ సందర్భంగా ముందుగా విజేతలకు ఎమ్మెల్యే గాంధీ అభినంద నలు,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారికి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంను పెంపొందిస్తాయి అని , స్నేహ భావం పెంపొందు తుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. యాంత్రిక జీవనంలో ప్రజలకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయి అని ప్రతి ఒక్కరు ఎదో ఒక క్రీడను ఎంచుకొని ఉన్నత స్థితిలోకి రావాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిఎస్పి సుంకర సత్యనారాయణ, మాదాపూర్ డివిజన్ బీఆ ర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, రాఘవేంద్రరావు, ఓం ప్రకాష్ గౌడ్ ,చంద్ర శేఖర్, రామారావు, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ జగదీష్, సెక్రటరీ దుర్గాప్ర సాద్ ,జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర రావు, ట్రెజరర్ శ్రీరామ్ మరియు అడ్వైజర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు.



సూర్య
**సబ్-ఎడిటర్స్ కావలెను**
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల ముఖ్య నాయకులు సమావేశం

## పాల్గొన్న తేళ్ల హరికృష్ణ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మున్నూరు కావు రాష్ట్ర సంఘాల ఆధ్వర్యంలో ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకై శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్నటువంటి మున్నూరు కావులకి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందని ఏదైనా కులం ఉందంటే అది మన మున్నూరు కావులు కులం మాత్రమే, తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన జాతి మున్నూరు కావులు జాతి, గత పది సంవత్సరాలుగా మున్నూరు కావు ఫైనాన్స్ కార్పొరేషన్ కోసం ఎన్నో ఉద్యమాలు అనేక విధాలుగా తెలంగాణలో ఉన్న అన్ని మున్నూరు కావు సంఘాలు నాయకులు, అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు చేస్తున్నఅప్పటికి కూడా ఎలాంటి ఫలితం పొందలేని మన మున్నూరు కావులు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో మున్నూరు కావు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పొందుపరచడాన్ని మున్నూరు కావు రాష్ట్ర సంఘాలు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాయి, రాబోయే ఎంపీ ఎలక్షన్స్ కన్నా ముందు మున్నూరు కావు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కావు రాష్ట్ర సంఘాలు ఈ యొక్క ప్రభుత్వాన్ని విన్న పించు కుంటున్నాయి అలానే డిమాండ్ చేస్తున్నాయి, మా యొక్క జాతి ఆకాంక్షను నెరవేర్చాలని రాష్ట్ర మున్నూరు కావు ప్రజల తరఫున రాష్ట్ర సంఘాలు కోరుతున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటులో కష్ట నష్టాలు తెలిసిన మున్నూరు కావు రాష్ట్ర సంఘాల నాయకులను, ప్రముఖులని అవకాశం కల్పించిలని మీ యొక్క ప్రభుత్వాన్ని మేము విన్న పిం చుకుంటున్నాము, ఈ యొక్క ప్రెస్ మీట్ లో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్ వి మహేందర్ పటేల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సంఘాలు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మున్నూరు కావు సంఘం తెలంగాణ రాష్ట్రం, ఎడ్ల రవికుమార్ పటేల్ మున్నూరు కావు డెవలప్మెంట్ ఫోరం, బండి సంజయ్ పటేల్ మున్నూరు కావు యువత, ఆరే దశరథం పటేల్ మున్నూరు కావు యువజన సంక్షేమ సంఘం, చింతపండు మహేంద్ర పటేల్ రాష్ట్ర కన్వీనర్ మున్నూరు కావు సంఘం తెలంగాణ, వనమాల ప్రవీణ్ పటేల్ మున్నూరు కావు సంఘం తెలంగాణ టీఎస్ అధ్యక్షులు అందరూ కలిసి ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, రాష్ట్ర, గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు జోన్నల సురేఖ, ఉమారాణి, బండారీ లత, సుకన్య, రజిత, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫ్‌నగర్ మండల పరిధిలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి -షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కార్వాన్ ఎమ్మెల్యే



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శనివారం ఆసిఫ్‌నగర్ మండలం తరపున మజ్లీస్ పార్టీ ప్రధాన కార్యాలయంలోగల దారుస్సలామ్‌లో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 121 షాదీ ముబారక్,165 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ మండల డిప్యూటీ తహసిల్దార్ గంగాప్రసాద్,వి.ఆర్.ఓ.కిరణ్‌తోపాటు కార్పొరేటర్లు స్వామి యాదవ్, నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్ల దందాకి పాల్పడే వారిపై నిస్సంకోచంగా ఫిర్యాదు చేయండి : పంజాగుట్ట ఏసిపి మోహన్ కుమార్




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : పంజాగుట్ట ఏసిపి డివిజన్ పరిధిలోని పంజాగుట్ట , మధురా నగర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో వున్న వీధి వ్యాపారులు మరియు చిరు వ్యాపారుల తో పంజాగుట్ట ఏ సి పి మోహన్ కుమార్ శాలివాహన నగర్ లో శనివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమం లో పంజాగుట్ట ఇన్స్పెక్టర్ శోభన్ , మధురా నగర్ ఇన్స్పెక్టర్ సైదులు లు పాల్గొన్నారు. సమావేశం లో ఏసీపి మోహన్ కుమార్ వ్యాపారుల తో మాట్లాడుతు రౌడి షీటర్లు రోజు వారి మామూళ్లు నెల వారి మామూళ్లు లేదా హఫ్తాలు, వసూళ్లు మొదలైన వాటి పేరుతో ఎవరైనా వేదింపులకు పాల్పడితే , డబ్బు డిమాండ్ చేసే వారిపై ఫిర్యాదు చేయడానికి వెనుకాడవద్దని వారికి సూచించారు . మరియు అటువంటి సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారిని కోరారు. సంఘ వ్యతిరేక వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారుల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన పక్షంలో వెంటనే తమను సంప్రదించాలని , ఎలాంటి భయం లేకుండా తమను సంప్రదిస్తే డబ్బులు డిమాండ్ చేసే వారి పై కటినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అందుబాటులో అంతర్జాతీయ స్థాయి విద్య

## హైదరాబాద్లో స్పాట్ అడ్మిషన్లకు శ్రీకారం చుట్టిన వేలాండ్ బాప్టిస్ట్ యూనివర్సిటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నాణ్యమైన విద్యాబోధన,నవతరానికి అవసరమైన కోర్సులను అందిస్తున్న అమెరికాలోని సుప్రసిద్ధ విశ్వవిద్యాలయం వేలాండ్ బాప్టిస్ట్ యూనివర్సిటీ మనదేశానికి తన సేవలను విస్తరించబోతోంది. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ విద్యాలయం.. అంతర్జాతీయ స్థాయికి విస్తరించాలన్నలక్ష్యసాధన లో భాగంగా హైదరాబాద్ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించబోతోంది. భారతీయ విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని విభిన్న సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తోంది. ఇందుకోసం శనివారం హైదరాబాద్లోని ఆదిత్య పార్కో సన్నాహక సమావేశం నిర్వహించింది. వేలాండ్ బాప్టిస్ట్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ బాబీ హాల్, ఎన్రోల్మెంట్ మేనేజ్మెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డేనియల్ బ్రౌన్, డైరెక్టర్ ఆఫ్ గ్లోబల్ ప్రాజెక్ట్స ,అలస్కా రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ డీన్ డాన్ యాష్లే, అకడమిక్ ఎఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ సిండీ మార్లో మెక్లెనగాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ విశ్వవిద్యాలయానికి విద్యా రంగంలో ఉన్న పేరు ప్రఖ్యాతలు, యూనివర్సిటీ పరిధిలో అందిస్తున్న వివిధ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల గురించి వివరించారు. 1908లో స్థాపించబడిన వేలాండ్ బాప్టిస్ట్ విశ్వవిద్యాలయం గుణాత్మక, పరివర్తనాత్మక విద్యను అందించడంలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిందని, విద్యార్థుల సర్వతో ముఖాభివృాఎద్ధే లక్ష్యంగా సేవలందిస్తోందని డాక్టర్ బాబీ హాల్ చెప్పారు. అధునాతన బిజినెస్ ఎడ్యుకేషన్ను అందుబాటు ధరలో అందించాలనే లక్ష్యంతో మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ బిజినెస్ అనలిటిక్స్, మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రోగ్రామ్లకు ఏడాదికి కేవలం 14,250 డాలర్లు (సుమారు రూ.11లక్షల 81 వేల రూపాయలు) ఫీజుగా నిర్ణయించామని తెలిపారు. దీనివల్ల అంతర్జాతీయ స్థాయిలో అందరికీ నాణ్యమైన విద్య అందడమే కాకుండా తమ విద్యావ్యవస్థలో సాంస్కృాఎతిక వైవిధ్యాన్ని తీసుకొస్తుందని ఆశిస్తున్నామన్నారు. టెక్సాస్లోని ప్లెయిన్వ్యూలో 116-సంవత్సరాల సమున్నత చరిత్ర కలిగిన వేలాండ్ బాప్టిస్ట్ విశ్వవిద్యాలయం ప్రాంగణంతో సహా మొత్తం ఆరుచోట్ల క్యాంపస్లున్నాయి. శక్తివంతమైన విద్య, సాంస్కృాఎతిక వాతావరణంలో భవిష్యత్తును నిర్మించుకోవాలనుకునే అంతర్జాతీయ విద్యార్థుల కు ఇవి ఆహ్వానం పలుకుతున్నాయి. భారతీయ విద్యార్థులకు తమ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు కల్పించేందుకు ఈ యూనివర్సిటీ.. హైదరాబాద్ లోని యూనివర్శిటీ హబ్ను అంతర్జాతీయ సేవా భాగస్వామిగా ఎంచుకుంది. ఈ విశ్వవిద్యాలయం లో ఐటీ, బిజినెస్ ఎడ్యుకేషన్లో ప్రవేశాల ప్రక్రియ సులభతరం చేయడానికి తాము సహకరించను న్నట్లు యూనివర్శిటీ హబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ అనిల్ పల్లా చెప్పారు. హైదరాబాద్ అమీర్పేట లోని ఆదిత్య పార్క్ హోటల్లో ఈ నెల 28న ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. వివరాలకు 63871 49133 నంబర్లో సంప్రదించవచ్చు. విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై వివిధ కోర్సులు, వాటికి సంబంధించిన ఫీజులు, ఇతర అంశాలపై విశ్వవిద్యాలయ ప్రతినిధులతో నేరుగా మాట్లాడవచ్చు.

# వూటీ మాస్టర్స్ 2024ను డ్రీమ్ వ్యాలీ గ్రూప్‌లో ప్రబలమైన ఫైనల్ రౌండ్ ప్రదర్శన

సోమాజిగూడ/మేజర్ న్యూస్: కోటి డ్రీమ్ వ్యాలీ గ్రూప్ ప్రెజెంట్స్ వూటీ మాస్టర్స్ 2024లో వూటీ గోల్ఫ్ కౌంటీలో ఆడిన 64 ఏళ్లలోపు ఎనిమిది సంవత్సరాలలోపు చివరి రౌండ్ ప్రదర్శన తర్వాత బెంగళూరుకు చెందిన యువకుడు శౌర్య బిను పి. జి .టి ఐ లో విజేత సర్కిల్లో చేరాడు.

పంతొమ్మిది ఏళ్ల శౌర్య (66-66-70-64) వారానికి మొత్తం 22-అండర్ 266తో ఎఫెక్టివ్ ఎనిమిది-షాట్ విజయాన్ని నమోదు చేసి రూ. విలువైన చెక్కును అందుకున్నాడు. 15 లక్షలతో టాటా స్టీల్ పీజీటీఐ ర్యాంకింగ్లో 10వ స్థానం నుంచి మొదటి స్థానానికి చేరుకున్నాడు.

బిను, ప్రొఫెషనల్గా తన రెండవ సీజన్ను మాత్రమే ఆడుతున్నాడు, నాలుగు రౌండ్లలో ఫీల్డ్ను లీడ్ చేయడం ద్వారా వైర్-టు-వైర్ విజేతగా నిలిచాడు. అతని చివరి రౌండ్ 64 ఆ రోజు అత్యుత్తమ స్కోరు.

కరణ్ ప్రతాప్ సింగ్ (73-66-68-67) శనివారం 67తో మూడు స్థానాలు ఎగబాకి 14-అండర్ 274తో రన్నరప్గా నిలిచాడు.

మూడు షాట్లతో ఓవర్నైట్ లీడర్గా నిలిచిన శౌర్య బిను, తొలి టైటిల్పై దృష్టి సారించే ఒత్తిడి ఉన్నప్పటికీ రౌండ్ ఫోర్లో మొదటి నుండి తేలికగా కనిపించాడు. అతను మొదటి ఏడు రంధ్రాలపై నాలుగు బర్డీలతో ముందుకు సాగడం ద్వారా గణనీయమైన సిక్స్-షాట్ ఆధిక్యాన్ని సాధించడం ద్వారా ఇది అతని సమీప ప్రత్యర్థులను ప్రారంభంలోనే వెనుకకు నెట్టింది.

శౌర్య మొదటిసారిగా వూటీ గోల్ఫ్ కౌంటీలో ఆడుతున్నాడు, అతను తన మొదటి నాలుగు బర్డీలలో మూడింటిపై పిన్ నుండి ఆరు అడుగుల దూరంలో తన షాట్లను ల్యాండ్ చేయడంతో కొన్ని అద్భుతమైన హిట్లతో మొదటి-తొమ్మిది కౌంట్ను చేసాడు.

శౌర్య, 'శౌర్యం' అని అర్థం చేసుకునే తన పేరుకు తగ్గట్టుగా జీవించాడు, తొమ్మిదవ తేదీన అతను 13వ తేదీన ఒక బర్డీతో మరియు పార్-4లో ఒక డేగ-రెండుతో గర్జిస్తూ తిరిగి వచ్చినప్పుడు బోగీని చూసి అవాక్కయ్యాడు, రెండు అత్యుత్తమ డ్రైవ్లకు ధన్యవాదాలు మరియు ఒక అతని అధికారాన్ని మరోసారి ముద్రించడానికి సుదీర్ఘ మార్పిడి. ఆర్మీ అధికారి కుమారుడైన బిను, 17వ మరియు 18వ తేదీల్లో ట్యాప్-ఇన్ బర్డీలకు దారితీసిన రెండు అసాధారణమైన అప్రోచ్ షాట్లతో స్టైల్గా సైన్ ఆఫ్ చేశాడు.

ప్రతి రౌండ్లో తన ఆధిక్యాన్ని పెంచిన శౌర్య ఇలా అన్నాడు, మూడు-షాట్ల ఆధిక్యం, నేను మంచి ఫామ్లో ఉన్నానని మరియు నా ప్రణాళికలు అమలులో ఉన్నాయని తెలిసి, రోజు ప్రారంభం నుండి నేను చాలా సౌకర్యవంతంగా ఉన్నాను. నాకు కోర్సు బాగా తెలుసు కాబట్టి ఇదంతా నా భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం. నాకు తెలిసిన షాట్లను నేను ఆడవలసి వచ్చింది. మొదటి బర్డీ నా కోసం బాల్ రోలింగ్ను సెట్ చేసింది. ఈ ప్రయత్నానికి నేను చాలా గర్వపడుతున్నాను.

గత సంవత్సరం నా రూకీ సీజన్లో, నిపుణులు తమ పనిని ఎలా నిర్వహిస్తారనే దానిపై నేను విలువైన అనుభవాన్ని పొందాను. గత సీజన్ నాకు చాలా ఉత్సాహంగా ఉంది, ఎందుకంటే నేను భారతదేశానికి చెందిన అత్యుత్తమ గోల్ఫింగ్ ప్రతిభావంతులందరినీ కలుసుకోవడం మరియు వారితో కలిసి ఆడడం. 2023లో అహ్మదాబాద్లో జరిగిన నా తొలి ఈవెంట్లో శుభారంభం కూడా నా ఆత్మవిశ్వాసానికి చాలా దోహదపడింది, అని శనివారం తన సంవత్సరాలకు మించి గొప్ప ప్రశాంతత మరియు పరిపక్వతను ప్రదర్శించిన బిను జోడించారు.

రాహిల్ గాంగ్జీ (70) 13-అండర్ 275 వద్ద మూడో స్థానంలో నిలిచాడు.

అర్జున్ ప్రసాద్ తన రౌండ్ 67లో ఎనిమిదో తేదీన హోల్-ఇన్-వన్ కాల్పులు జరిపాడు. ప్రసాద్ 10-అండర్ 278తో ఏడో స్థానంలో నిలిచాడు.

వికారాబాద్కు చెందిన మహ్మద్ అజర్ (71) ఫోర్ అండర్ 284తో 18వ స్థానంలో నిలిచాడు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన టిజివోస్ నూతన కార్యవర్గం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం నూతన అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి అభివందనలు తెలియ జేశారు. జి.ఏ.డి. ఆదేశాలను అనుసరించి ప్రణాళిక బద్ధంగా,ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించడానికి సహకరించిన ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లోనున్న 3 డి.ఏ.లల్లో కనీసం ఒకటైన సత్వరమే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగా విడుదల చేయాలని, ఈ-కుబేరులో ఉన్న బిల్లుల విడుదల,పెండింగ్‌లోనున్న డి.ఏ. ఏరియల్స్ బిల్లులలను సత్వరమే విడుదల చేయాలని వారు సి.ఎం. రేవంత్‌రెడ్డికి విన్నవించారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగిందని, మెరుగైన పి.ఆర్.సి.ని ప్రకటించాలని, సి.పి.ఎస్. అంశం,జి.ఓ.317 సమస్య,జనరల్ బదిలీలు,ఉద్యోగులకు,పెన్షనర్లకు ఈ.హెచ్.ఎస్.ను ఉద్యోగుల కాంట్రీబ్యూషన్‌తో వెంటనే అమలులోకి తేవాలనే విషయాలపై త్వరితగతిన పరిష్కరించాలని సి.ఎం. రేవంత్‌రెడ్డికి విన్నవించడం జరిగిందన్నారు. ఈ రోజు జి.ఓ.317ద్వారా నూతన జోన్లు ఏర్పాటుచేసి,అనాలోచితంగా ఉద్యోగులను బదిలీ చేయడం వల్ల నష్టపోయిన వారికి న్యాయం చేయడానికి రాష్ట్ర క్యాబినేట్ సబ్ కమిటీ వేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించే విషయంలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రాష్ట్రంలో అమలు జరిగేవిధంగా 33 జిల్లాలు, రెండు స్పెష్ బ్రాంచ్ హైదరాబాద్ సిటీ, సెక్రెటిరేయేట్‌తోకల్పి సుమారు 35వేల పైచిలుకు టి.జి.ఓ.లు,57 హెచ్.ఓ.డి. యూనిట్లు అదరంకల్పికట్టుగా కృషి చేస్తామని వారు సి.ఎం. రేవంత్‌రెడ్డికి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కల్సి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలిపిన వారిలో టి.జి.వోస్ రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రతినిధులు ఏలూరి శ్రీనివాస్‌రావు,ఏ.సత్యనారాయణ, శ్యామ్,ఏ.జగన్‌మోహన్‌రావు,ఎం .ఉపేందర్‌రెడ్డి,ఏ.పరమేశ్వర్‌రెడ్డి,జి. దీపారెడ్డి, ఎం.రామకృష్ణాగౌడ్,పి. యాదగిరి గౌడ్, సలహాదారులు టి. రవీందర్‌రావు, జి. పురుషోత్తంరెడ్డి, వి. సురేష్‌లు ఉన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘానికి నూతన కార్యవర్గం ఏర్పాటు

### కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాసరావు-రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏ.సత్యనారాయణ ఏన్నిక

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘానికి ఇటీవల ఎల్బీనగర్‌లోని పల్లవి గార్డెన్‌లో ఏన్నికలు జరిగాయి. ఈ ఏన్నికల్లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బి. శ్యామ్,ఉపాధ్యక్షులుగా ఏ. జగన్‌మోహన్‌రావు, కోశాధికారిగా ఎం. ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరిగా ఏ.పరమేశ్వర్‌రెడ్డి,మహిళా ప్రతినిధిగా జి. దీపారెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరిగా మాచర్ల రామకృష్ణాగౌడ్,కార్యవర్గ నిర్వాహక సభ్యులుగా పంతంగి యాదగిరి గౌడ్‌లు ఏన్నికయ్యారు. అదేవిధంగా సంఘం సలహాదారులుగా టి. రవీందర్‌రావు, జి.పురుషోత్తమ్‌రెడ్డి,వాంకుడోత్ సురేష్‌లు ఏన్నికయినట్లు నూతన రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణలు తెలిపారు.




# రూ.50 కోట్లతో హెల్త్ ఆన్ అజ్ విస్తరణ

## ఇంటి వద్దకే 24 గంటలూ నర్సింగ్, ఫిజియో థెరపీ సేవలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యుత్తమ నర్సింగ్ -ఫిజియో థెరపీ సేవలను,రీజనబుల్ ధరల్లో ఇంటి దగ్గర అందు కోవచ్చని హెల్త్ ఆన్ అజ్ ఛైర్మన్ లింగమనేని రమేశ్ తెలిపారు.ఇందుకోసం తమ మొబైల్ యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వ్యాధిగ్రస్తులుక్షతగాత్రులు /శస్త్రచికిత్సానంతరం కోలుకుంటున్న వారు తమ కు అవసరమైన వైద్య/ఫిజియోథెరపీ సేవల కోసం ఈ యాప్లో 24 గంటలు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. నగరాల్లో నెలకొల్పుతున్న శాటిలైట్ (స్పోక్స్) కేంద్రాలను నెలకొల్పాం. మొబైల్లో బుక్ చేయగానే,సాధ్యమైనంత త్వరగా ఇంటికి వెళ్లి, నర్సింగ్ సేవలందించేందుకు సుశిక్షితులైన నర్సింగ్ ,ఫిజియోథెరపీ, ఫార్మసీ డెలివరీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. మొత్తంమీద 300కు పైగా మా సిబ్బంది ఉన్నారని రమేశ్ వివరించారు. మాదాపూర్లో 28 పడకలు, ఫిజియోథెరపీ స్టూడియో,ఔషధ-సర్జికల్ పరికరాల స్టోర్తో కూడిన సమగ్ర కేంద్రాన్ని సిద్ధం చేశాం అని తెలిపారు.విశాఖపట్నంలో 20 పడకలతో ఏర్పాటు చేస్తున్నది 3 నెలల్లో సిద్ధమవుతుందని భరతెడ్డి తెలిపారు. 6 నెలల్లో రెండో దశ విస్తరణ చేపడతాం. మరో 2-3 కేంద్రాలు నెలకొల్పుతాం. అప్పటికి మా సిబ్బంది సంఖ్య రెట్టింపవుతుంది. ఆంధ్రప్రదేశ్లో విజయవాడ, తిరుపతిలలో




ఒక్కో కేంద్రం, బెంగళూరులో మరో కేంద్రాన్ని ప్రారంభించాలన్నది మా ప్రణాళిక. ఇప్పటికే రూ.50 కోట్లు పెట్టుబడి చేశాం అన్నారు. రాబోయే మూడేళ్లలో విస్తరణ పథకాలకు మరో రూ.150-175 కోట్ల పెట్టుబడి అవసరం. ఇప్పటివరకు ప్రమోటర్లే పెట్టుబడి పెట్టారు. భవిష్యత్తు ప్రైవేటు వెంచర్, ఈక్విటీ క్యాపిటలిస్టుల నుంచి నిధులు సమీకరిస్తాం అని భరత్ రెడ్డి తెలిపారు.

## సికింద్రాబాద్‌లో తళుక్కుమన్న మోడల్






సికింద్రాబాద్,మేజర్‌న్యూస్ఃసికింద్రాబాద్ లో ప్రముఖ మోడల్స్ తలుక్కుమన్నారు. వరల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా-2024 పేరుతో బాలం రాయ్ క్లాసిక్ గర్డన్లో ఫ్యాషన్ షో నిర్వహించారు. మిస్,మిస్టర్,మిసెస్,టీన్,ప్రిన్స్,ప్రిన్సెస్ లు వరల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా-2024 టైటిల్ కోసం పిల్లలు ర్యాంప్ వాక్ చేశారు. మహిళలు,పురుషులు కూడా పోటో లకు పోజులిచ్చి రాంప్ వాక్ చేశారు.



సికింద్రాబాద్,మేజర్‌న్యూస్ఃప్రింటర్స్ డే సందర్భంగా ఈరోజు రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో కలాసిగూడ బస్తీలో జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్ లో మక్తల్ ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సంరక్షణ క్యాంపుని గౌరవనీయులైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ,శ్రీమతి అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ ,మక్తల్ ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ సభ్యులు, వైద్యులు,డివిజన్ నాయకులు మరియు స్థానిక బస్తీ వాసులతో కలిసి ప్రారంభించారు తదనంతరం పేద మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే గారు తెలిపారు ఇలాంటి శిబిరాలను మరిన్ని ఏర్పాటు చేయాలని వైద్యులతో తెలిపారు.

## గొప్ప ఆధ్యాత్మికవేత్త సంతు రవిదాస్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) : గొప్ప ఆధ్యాత్మికవేత్త సంతు రవిదాస్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య అన్నారు. హిందూ ప్రచార ధర్మకర్త, సంతు రవిదాస్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దళిత అభ్యున్నతవాదులువెలుగులోకి వస్తున్నారన్నారు. దళితుల ప్రగతి కేవలం బీజేపీతోనే సాధ్యమని, ఇందులో భాగంగానే ఏబీసీడీ వర్గీకరణకు మోడీ సర్కార్ పచ్చ జెండా ఊపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంకనోళ్ల వెంకటేష్, వంశీకృష్ణ, అంతిగారి నరేష్, ఎంకనోళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ బాలోత్సవం అద్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్సు ప్రదర్శనలు సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గా విచ్చేసిన లార్డ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ... నిరంతరం పిల్లల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంచుతున్నదని ప్రశ్నించడమే కాదు సమాధానాన్ని రాబట్టే పద్ధతి, సత్యాన్ని శోదించే పద్ధతి తెలంగాణ బాలోత్సవం మంచి కృాఎషి చేస్తుందని అన్నారుప్రజల కోసమే సైన్స్ ను ఉపయోగపెట్టాలని ప్రభుత్వాలను కోరారు సైన్సు ద్వారానే దేశాభివృాఎద్ధి సాధ్యమవుతుందని శాస్త్రీయ ఆలోచన అనే లక్ష్యంతో పిల్లల్లో సైన్స్ అవగాహన కల్పించి మూఢనమ్మకాలను పారదోలాలని పిల్లల కు పిలువు ఇచ్చారు కవి, రచయిత డిప్యూటీ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ...మనిషిని మహోన్నతుడుగా మార్చేది సైన్స్ విప్లవమేనని అన్నారు ప్రజల జీవితాన్ని సుఖమయం చేసేది టెక్నాలజీ అని, ప్రజల కోసం సైన్స్ గా ప్రగతి కోసం సైన్స్ గా సైన్సును గుర్తించి పరిష్కారాలని ప్రయోగాల ద్వారా రుజువు చేయడమే నని అన్నారు రాధిక గారు మాట్లాడుతూ పిల్లల్లో సైన్స్ విజ్ఞానం అందించడం సైన్సు పట్ల పిల్లలను ఆకర్షించడం అతి పెద్ద సవాల్ ను బాలోత్సవం తీసుకోవడం హర్షణీయం అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం అద్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఎన్ సోమయ్య ఉపాద్యక్షురాలు కె సుజావతి,మమత, రూపరుక్మిణీ జి, బుచ్చిరెడ్డి జన విజ్ఞాన వేదిక కోయ వెంకటేశ్వర రావు , హరికృాఎష్ణ శాంతారావు గారు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధే ప్రధాన ధ్యేయం

## డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 15 వ డివిజన్ హైదర్‌షాకోట్ పాత గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులను డిప్యూటీ మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ప్రధానంగా ప్రజలకు అవసరమైన నీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అంశాలతో పాటు ఇతర రంగాలను సైతం అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా తమకు తెలియజేస్తే సత్వర పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఉన్నతాధికారులను నేరుగా కలిసి పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : మండలంలో వివిధ గ్రామాలో నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ ఆయా నూతన గృహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరన్నపల్లి గ్రామంలోని బుచ్చిబాబు నూతన గృహప్రవేశ కార్యక్రమం, తలకొండపల్లి మండల కేంద్రంలోని కటికెల మధు యాదవ్ నూతన గృహప్రవేశం, వెల్జాల్ గ్రామంలో గోద జంగయ్య యాదవ్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జయమ్మబోస్ వెంకటయ్య, నాగమణి లింగం గౌడ్, హైమావతి రమేష్, నాయకులు మల్లేష్ యాదవ్, శ్రీను, రాజు గుప్తా, శ్రీకాంత్ యాదవ్, పాండు, గిరి, మల్లేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో మహిళా కార్మికులకు అండగా ఉంటాం

### కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్‌లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న మహిళా కార్మికులకు అండగా ఉంటామని కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఈ మేరకు మహిళా కార్మికులకు కార్పొరేటర్ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో పని చేసే మహిళా కార్మికులకు ఎలాంటి ఇబ్బంది ఎదుర్కొన్నా తమకు తెలియజేయాలన్నారు. వాటిని కార్పోరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. మహిళా కార్మికులు పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతారని, అందులో భాగంగా వారు వారి ఆరోగ్యాన్ని సైతం సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కౌన్సిలర్లు



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః మణికొండ మున్సిపల్‌లోని నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్‌ని శనివారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మీనా ముత్యాలు, జ్యోతి మల్లేష్, లక్ష్మీనారాయణ, శ్వేతా కిరణ్‌కుమార్, పురుషోత్తం, కో అప్షన్ సభ్యురాలు అజీమున్నిసా జహంగీర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చుతూ ముందుకు సాగాలని వారు కొరారు.

## శ్రీవెంకటేశ్వర కాలనీలో శివాలయానికి భూమి పూజ భూమి పూజలో బిజెపి అందెలతోపాటు పలువురు నాయకులు



బాలా పూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 24): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ శ్రీవేంకటేశ్వర కాలనీ లో నూతనం గా నిర్మించిన శివాలయనీకి భూమి పూజ. మహేశ్వరం నియెాజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నాదర్గుల్ శ్రీ వెంకటేశ్వర కాలనీలో నూతనంగా నిర్మిం చుచున్న శివాల యం భూమి పూజ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మహే శ్వరం నియోజ కవర్గం ఇన్చార్జి అందెల శ్రీరామ్ యాదవ్ తో పాటు పలు వురు నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక బిజెపి కార్యకర్తలు కాలనీవాసులు పలువురు నాయకులు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ పేర్కొన్నారు. సమ్మె సందర్భంగా శనివారం కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ కు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ... మెస్ చార్జీలు జీతాలు సమయానికి క ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని అన్నారు. దానికి అనుగుణంగా ఈనెల 28న జరిగే కలెక్టర్ ఆఫీస్ లో ముట్టడి కార్యక్రమాన్ని మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. పేద కార్మికుల కడుపులు నింపడం కోసం నగలు తాకట్టు పెట్టి వండి పెడుతున్న కార్మికులకు జీతాలు బిల్లులు రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో కార్మికులు ఉన్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి నెల 5 తారీకు లోపు కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నెట్ చార్జీలు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వంట పాత్రలు, గ్యాస్ సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించాలని, వంటసోడా ఏర్పాటు చేయాలని కార్మికులకు సంవత్సరానికి రెండుసార్లు యూనిఫామ్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కమిటీ సభ్యులు కళ్యాణ్, శ్రీనివాస్, లావణ్య, శోభ, అండాలు, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.